క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాల పరిశీలన



కొండావారిపాలెంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఏఈ ఫణీంద్ర

మొగల్తూరు: ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణలను వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ ఫణీంద్ర సూచించారు. సోమవారం మొగల్తూరు పంచాయతీ కొండా వారిపాలెం జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణా లను ఆయన పరిశీలించారు. ఈ కాలనీలో మంజూరైన 42 ఇళ్లలో 32 పూర్తయ్యాయని, మిగిలిన 15 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్టు చెప్పారు. ఆయన వెంట వర్క్ఇన్‌స్పెక్టర్లు రవి, వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

40 మంది చిన్నారులకు పోలియో చుక్కలు



పడమటిపాలెంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

మొగల్తూరు: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సోమవారం ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు ఇంటింటికీ సుమారు 40 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని డాక్టర్ దినేష్ చెప్పారు. మొగల్తూరు మండలంలోని 5,531 మంది చిన్నారులకు గాను 5,397 మందికి ఆదివారం పోలియో చుక్కలు వేసిన విషయం విదితమే.

సీఎం జగన్ ఆశయాలను నెరవేర్చాలి



ఇలపర్రులో కన్వీనర్ అనురాధను సత్కరిస్తున్న వలంటీర్లు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తూ వలంటీర్లు సేవలందిస్తున్నారని ఆచంట నియోజకవర్గ వలంటీరు కన్వీనరు కర్రి అనురాధ జోగి రెడ్డి అన్నారు. సోమవారం ఇలపర్రు, ములపర్రు, నడిపూడిలో వలంటీర్లతో సమావేశం నిర్వహించి, ప్రజలకు సత్వరం సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అందించాలని సూచించారు. సీఎం జగన్ ఆశయాలను వలంటీర్లు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు అనురాధను ఘనంగా సత్కరించారు.

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఆకివీడు: దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, నిధులు కేటాయిస్తుందని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు చెప్పారు. మండలంలోని గుమ్ములూరు గ్రామంలోని పురాతన రామాలయాన్ని పునః ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన మోషేన్‌రాజు మాట్లాడుతూ అన్ని మతాల దేవాలయాల అభివృద్ధికి సీఎం జగన్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. గుమ్ములూరు రామాలయంకు టీటీడీ నిధులు రూ. 10 లక్షలు వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు. గ్రామ మాజీ సర్పంచ్, ఎఎంసీ మాజీ చైర్మన్ వానపల్లి బాబూరావు మాట్లాడుతూ రామాలయం సమీపంలో కల్యాణ మండపం నిర్మాణానికి గ్రామస్తులు ప్రతిపాదించారని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కాళ్ల: బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కే. సూర్య కుమారి తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా సీసలి గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ సెంటర్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిళ్ళకుర్తి ధనలక్ష్మి, ఎఎన్ఎం మేరీ, అంగన్‌వాడీ కార్యకర్త సిహెచ్ రామ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వారోత్సవాలు

భీమవరం: ఉమెన్స్ డే వారోత్సవాల్లో భాగంగా భీమవరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సోమవారం జువ్వలపాలెం రోడ్డులోని బ్యాంకు రీజినల్ కార్యాలయం నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు బ్యాంకు సిబ్బంది, వినియోగదారులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పెద అమిరంలోని అరుణోదయ మనోవికాస కేంద్రానికి ఇన్వర్టర్స్, బ్యాటీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రీజినల్ హెడ్ పి సంగీతకుమారి, డీఆర్‌హెచ్ఆర్ దివాకర్, ఎస్ఎస్‌పీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పెనుగొండ : వల్లూరులో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న గ్రామస్తులు



పెనుగొండ : కమ్యూనిటీ భవన నిర్మాణంపై శ్రీరంగనాథరాజుకు వివరిస్తున్న పెనుమంట్ర గ్రామస్తులు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండుకళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం వల్లూరు నీరుల్లిపాలెంలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్లను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద్ ప్రకాష్‌లతో కలిసి శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనతో ప్రతి పేద కుటుంబానికీ అండగా నిలిచిన సీఎం జగన్‌కు రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. జెడ్పీచైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ సీఎం జగన్ మహిళా సంక్షేమానికి పెద్దపీటవేసి సామాజిక న్యాయం, సామాజిక భద్రత కల్పించారని చెప్పారు. మహిళలంతా సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. అనంతరం శ్రీరంగనాథరాజును గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పోడూరు జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, వైస్ ఎంపీపీ తాళం శ్రీను, సర్పంచ్ నేలపూడి బేబీ, ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, సొసైటీ చైర్మన్‌లు వీర వీరభద్రం, నారిన వీర వెంకట సత్యనారాయణ, కరుగోరుమిల్లి గ్రామ ఇన్‌చార్జి ముత్యాల నాగేశ్వరరావు, భీమలాపురం ఇన్‌చార్జి మొల్లేటి రామకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు

ఇచ్చిన హామీమేరకు కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తుండడంతో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు సోమవారం తూర్పుపాలెంలో ఆచంట నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ భవననిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని శ్రీరంగనాథరాజు చెప్పారు. టీటీడీ నుంచి పలుగ్రామాల్లో ఆలయ నిర్మాణాలకు నిధులు మంజూరుచేసినట్టు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు జరిగాయని, సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, కేవీఎస్ నారాయణ రెడ్డి (వాసు), ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, మండల కన్వీనర్లు నల్లిమిల్లి వేణు ప్రతాప రెడ్డి (బాబి), జక్కంశెట్టి చంటి, పిల్లి నాగన్న, తమనంపూడి అబ్బులు రెడ్డి, తేతలి చిట్టిరెడ్డి, కొండేటి సురేష్ బాబు, చింతపల్లి గురుప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో జోరుగా అభివృద్ధి

పోడూరు: జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో గ్రామాల అభివృద్ధి జోరుగా సాగుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం ఆయన పోడూరు శివారు అంబటివానిచెరువులో చించినాడ పంట కాలువపై సుమారుగా రూ.25 లక్షలతో నిర్మించిన వంతెన, రూ.20.80 లక్షలతో నిర్మించిన పోడూరు-2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం, గడపగడప నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను, గుమ్మలూరులో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం-1, రూ. 43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం-2 భవనాలు, రూ.23.94 లక్షలతో నిర్మించిన గుమ్మలూరు-1 రైతు భరోసా కేంద్రం, రూ.25 లక్షలతో పైడావలో నిర్మించిన నూతన వంతెనను ప్రారంభించారు. పోడూరు శివారు చంద్రరాజుచెరువులో ఏసుక్రీస్తు ప్రార్థన మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్‌లు శెట్టిబత్తుల సువర్ణరాజు, గొట్టుముక్కల సోనియారమేష్, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఏపీసీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, ఎంపీటీసీలు పోడూరి నాగరాజారావు, పోతాబత్తుల శ్రీలక్ష్మీదుర్గ, అంబటి సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు, పాలా ఏడుకొండలు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, పాస్టర్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



పోడూరు : పైడావలో వృద్ధురాలిచే వంతెనను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి



పోడూరు : ఫిల్టర్‌వాటర్‌ప్లాంట్ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి

నేడు పాతపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

మొగల్తూరు: మండలంలోని పాతపాడు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేయనున్నట్టు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు తెలిపారు. గ్రామ సచివాలయ భవనంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిబిరంలో మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు మరో ముగ్గురు స్పెషలిస్టులు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గ్రామాల్లో పంట బోదె పనులు



పేరుపాలెం నార్త్‌లో పంట బోదెలో పూడిక తీస్తున్న ఉపాధి కూలీలు

మొగల్తూరు: మండలంలోని శేరేపాలెం, పాలకమ్మ చెరువు, కేపీపాలెం నార్త్, సౌత్, పేరుపాలెం నార్త్, సౌత్, మొగల్తూరు పంచాయతీలోని కొత్తకాయల తిప్ప, నక్కావారిపాలెం, ఇంజేటివారిపాలెం తదితర ప్రాంతాల్లో సోమవారం ఉపా ధి హామీ పథకంలో పంటబోదెలు తవ్వారు. ఉపాధి కూలీలతో పంట బోదెల్లో పూడిక తీయిస్తున్నట్టు జేఈ వి.ఆనంద్ తెలిపారు.

గ్రామాల్లో సదుపాయాలకు పెద్దపీట

చీఫ్ విప్ ప్రసాదరాజు



చిట్టవరంలో రహదారిని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో నిర్వహించిన పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.36 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న రక్షిత మంచి నీటి సరఫరా పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.43 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్, జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన పలు సీసీ రోడ్లను ప్రసాదరాజు ప్రారంభించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే పలు రోడ్లు, రక్షిత మంచినీటి పరఫరా అభివృద్ధి పనులు ప్రారంభించగా, పలు పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. చిట్టవరంలో రక్షిత మంచినీటి పైపులైన్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశామని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేస్తే తాగునీటి ఇబ్బందులు ఉండవని అన్నారు. గతేడాది రూ.80 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో పైపులైన్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఈ రోజు శంకుస్థాపన చేసిన పనులతో మొత్తం గ్రామంలో పూర్తిస్థాయిలో తాగునీటి అభివృద్ధి పనులు పూర్తిచేసినట్టువుతుందని తెలిపారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని అన్నారు. రూ.1.30 కోట్లతో డ్రెయినేజీ నిర్మించామన్నారు. నాడు నేడులో పాఠశాలను అభివృద్ధి చేశామని తెలిపారు. గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేశామన్నారు. నరసాపురం ప్రధాన రహదారి నుంచి గొంది వరకు ఉన్న రహదారిని ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. ఈ సందర్భంగా గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను పూర్తి హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు ప్రసాదరాజు అందించారు. ఈ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లపై లబ్ధిదారులు పూర్తి హక్కులను కలిగి ఉంటారని చెప్పారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్కా లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్కా లక్ష్మీనారాయణ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్ చల్లా సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకిలేటి మధు, కోళ్ల శ్రీను, జక్కంపూడి నాని, పట్నాల సుబ్బారావు, ఏలూరి పండు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణను కలిసిన వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గుడాల గోపి



24వ వార్డులో లబ్ధిదారులకు నవరత్నాల బ్రోచర్‌ను అందిస్తున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలోని 24వ వార్డులో సోమవారం ఆయన జగనన్నతో జనం.. గోపన్నతో మనం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నవరత్నాల బ్రోచర్‌ను అందజేశారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని, పాలకొల్లులో విజయానికి సహకరించాలని కోరారు. పట్టణ ప్రజలను వేధిస్తోన్న మురుగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే నిధులు మంజూరు కోసం ప్రతిపాదించానని చెప్పారు. దమ్మయ్యపత్తి, బెజవాడ కోడు డ్రెయిన్లు మరమ్మతులు చేయిస్తానని తెలిపారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు మూడు మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. పట్టణంలోని 24, 25, 26 వార్డుల్లో రూ.5 కోట్లతో డ్రెయిన్లు, సీసీ రోడ్లు నిర్మించామని వివరించారు. 24వ వార్డులో మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణను గోపి మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, జేసీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఖండవల్లి వాసు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ మోర్త గిరీష్, వార్డు ఇన్‌చార్జి కావలి శ్రీనివాసరావు, వార్డు నాయకులు బొలిశెట్టి ఉమామహేశ్వరరావు, మండెల ప్రసాద్, ముత్యాల ప్రసాద్, రొబ్బా వెంకన్న, కలిగితి రాజారావు, పొట్టిపాటి హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గోపిని సత్కరించిన ఏసురాజు

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి అన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు కార్యాలయంలో సోమవారం మండల ప్రచార కమిటీ అధ్యక్షుడుగా నియమితులైన పెన్మెత్స ఏసురాజు, పార్టీ ముఖ్యనాయకులు గోపిని కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ప్రచార కమిటీ కీలకంగా పనిచేసి పార్టీ విజయంలో ముఖ్యభూమిక కావాలని ఏసురాజుకు గోపి సూచించారు. పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్, పార్టీ నాయకులు మడికి విక్రమ్, అంబటి శేషగిరి, కోలాటి నవీన్, పలు గ్రామాల కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నాయకుల వినతి

ఓపీఎస్ అమలు చేసి ఉద్యోగులందరికీ న్యాయం చేసేలా సీఎం జగన్ దృష్టికి తీసుకువెళతానని గుడాల గోపి యూటీఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు. పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాలకు చెందిన పలువురు యూటీఎఫ్ నాయకులు గోపిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2004లో చంద్రబాబు సీపీఎస్ అమలు చేసి ఉద్యోగులందరికీ అన్యాయం చేశారన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు మేలు చేసే విధంగా జీపీఎస్ విధానం అమలు చేశారన్నారు. అయితే పాత పెన్షన్ స్కీమ్ అమలు చేసిన రాజకీయ పార్టీలకే తమ మద్దతు ప్రకటిస్తామని ఓట్ ఫర్ ఓపీఎస్ నినాదంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ముందుకు వెళుతున్నాయన్నారు. మానిఫెస్టోలో ఓపీఎస్ విధానం అమలు చేసే పార్టీలకు తమ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డు ఎంఈఓ ముదునూరి రంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు కె.రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు జి.లక్ష్మీనారాయణ, పోలిశెట్టి క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం రాజశేఖర్, పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 25వ వార్డులో జగనన్నతో జనం.. గోపన్నతో మనం

పాలకొల్లు అర్బన్: స్థానిక 25వ వార్డులో మంగళవారం ఉదయం 8 గంటలకు జగనన్నతో జనం.. గోపన్నతో మనం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వార్డ్ ఇన్‌చార్జిలు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న జేసీ రామసుందరరెడ్డి

ఉండి: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామసుందరరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉండి, ఆకివీడు మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఈవోపీఆర్డీలు, మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై జేసీ సమావేశమైయ్యారు. ఉండి(60)అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి భీమవరం విష్ణు కాలేజ్, సీతా పాలిటెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ రెండవ అంతస్థులో స్ట్రాంగ్‌రూం, బాట్మింటన్ కోర్టు, ఒకటి,రెండు భాగాల్లో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అభ్యర్థులు, వారి ఖర్చులు మూడుసార్లు వ్యయ పరిశీలనకులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా అక్రమంగా నగదు గాని వస్తువులు గాని రవాణా లేదా పంపిణీ చేస్తున్నట్లయితే వెంటనే ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఈఎస్ఎంఎస్) యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. పోలింగ్‌కి రెండు లేదా మూడు రోజుల ముందుగా ఎక్కువ నేరాలు జరిగే అవకాశం ఉంటుంది కనుక అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు బాగా, ఏదైనా అనుమానం ఉంటే సంబంధిత నోడల్ అధికారిని సంప్రదించాలని సూచించారు.

ఆచంటేశ్వరస్వామి కల్యాణోత్సవాలకు సర్వం సిద్ధం



రామేశ్వరస్వామి



ఆచంటలో ఆచంటేశ్వరుని (రామేశ్వర స్వామి) ఆలయం

పెనుగొండ : ప్రసిద్ధిగాంచిన ఆచంటలోని ఆచంటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఉత్సవాలు సందర్భంగా స్వామి వారిని దర్శించేందుకు భక్తుల సౌకర్యార్థం బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం చుట్టూ చలువ పందిళ్లు నిర్మించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ చైర్మన్ బుద్దిరాజు విద్యాసాగర్, కమిటీ సభ్యులు, ఆలయ ఈఓ. రామచంద్రకుమార్‌లు వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు తిరునాళ్లలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఎ.వేమవరం పీహెచ్‌సీ, ఆచంట సీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో పాటు, మందులు అందుబాటులో ఉంచారు. ఆచంట సర్పంచ్ కోట సరోజని, పంచాయతీ కార్యదర్శి నాగబాబు ఆధ్వర్యంలో పారిశుధ్య పనుల పర్యవేక్షణ చేస్తున్నారు.

ఐదు రోజుల పాటు అన్నదానం

ఉత్సవాల ఐదు రోజులు స్వామి వారి సత్రంలో అన్నదానానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి అన్ని రోజులు అన్నదానం చేయడం విశేషం. గ్రామ పెద్దలు కమిటీగా ఏర్పడి ఏటా భక్తులకు అన్నదానం చేస్తున్నారు.

శివరాత్రి పర్వదినాన రథోత్సవం

కల్యాణోత్సవాల సందర్భంగా శ్రీస్వామివారి కళావేదికపై వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ శ్రీస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలు చేస్తారు. ఆరో తేదీ తెల్లవారు జామున 4 గంటలకు శ్రీస్వామికి కల్యాణ మహోత్సవం, 06, 07వ తేదీ రాత్రి శ్రీస్వామి వారి గ్రామోత్సవం, 08వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి , రథోత్సవం, 09వ తేదీ రాత్రి 8 గంటలకు అష్టావధానం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, 10వ తేదీ శ్రీస్వామి వారికి త్రిశూలోత్సవం, గ్రామోత్సవం అనంతరం పుష్పోత్సవం నిర్వహించనున్నారు.